ప్రజాశక్తి
సోమవారం 7 జులై 2025
8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





ముగిసిన గడువు

• వేతనాల పెంపుపై మంత్రి వర్గ ఉప సంఘం హామీ • ఉధృత రూపం దిశగా ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె



విజయవాడ ధర్నాచౌక్‌లో నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

ప్రజాశక్తి-విజయవాడ

'మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల వేతనాలు ఎంతో కొంత పెంచుతాం... నాలుగు రోజులు గడువు ఇవ్వండి' అని ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులతో మంత్రి వర్గ ఉపసంఘం తరుపున మునిసిపల్ మంత్రి నారాయణ, సిడిఎంఎ అధికారులు ఈ నెల 3వ తేదీన జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ ఈ నెల 6వ తేదీ ఆదివారంతో గడువు ముగిసింది. కానీ కార్మికుల వేతనాల పెంపు అంశం, ఇతర డిమాండ్స్ పరిష్కారంలో నేటికీ సిడిఎంఎ వద్ద నుంచి ఎటువంటి సమాచారం రాలేదు. మున్సిపల్ ఇంజినీరింగ్ (వాటర్, పార్కు, వెహికల్ డిపో మెకానిక్‌లు, స్ట్రీట్‌లైటింగ్, టౌన్‌ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్లు) కార్మికుల చేపట్టిన సమ్మె ఉధృత రూపం దాల్చకుండా మంత్రివర్గ ఉపసంఘం, సిడిఎంఎ చర్యలు తీసుకోవాల్సి ఉంది. వేతనాల పెంపు అంశం అనేది గత అనుభవాల రీత్యా ఓరల్‌గా కాకుండా రిటన్‌గా, అధికారికంగా యూనియన్ నేతల మధ్యలోనే వెల్లడించాలని ఇంజినీరింగ్ కార్మికులు, యూనియన్ నేతలు స్పష్టం చేస్తున్నారు.

విజయవాడ ధర్నాచౌక్‌లో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన ఉద్యమం ఉధృత రూపం దాల్చి, విజయవాడ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా నగరాలు, పట్టణాల్లో పారిశుధ్యం, ఇతర ఇంజినీరింగ్ పనులు స్తంభించక ముందే మంత్రి వర్గ ఉపసంఘం, సిడిఎంఎ మేల్కొనాలని, లేకపోతే ఉద్యమం ఉధృతమై భవిష్యత్‌లో జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తోందని యూనియన్ నేతలు హెచ్చరిస్తున్నారు. తాడోపేడో తేల్చుకునేందుకు ఇంజినీరింగ్ కార్మికులు రోజుకో రీతిలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. స్తంభించిన కార్యకలాపాలతో ఇప్పటికే నగర ప్రజల పలు రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల నుంచి అధికారులపై ఒత్తిడి పెరుగుతుంది. మంచినీటి సరఫరా, పార్కులు, వీధిలైటింగ్, వెహికల్ డిపోలో వాహనాల మరమ్మతులు, టౌన్‌ప్లానింగ్ ఇలా ప్రతి సెక్షన్‌లో పనుల పూర్తిగా నిలిచిపోయి నగరపాలక సంస్థలో అస్తవ్యస్తంగా తయారైంది. జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనం రూ. 15 వేలు ఉన్న కార్మికులకు రూ. 21 వేలు, అలాగే 18,500 ఉన్న వారికి రూ.24,500 పెంచడంతో పాటు సంక్షేమ పథకాలు ఇంజినీరింగ్ కార్మికులతో పాటు మునిసిపల్ శానిటేషన్ కార్మికులకు కూడా వర్తింపచేయాలని, పర్మినెంట్ తదితర డిమాండ్స్‌తో మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత నెల 25 నుంచి మునిసిపల్ ఇంజినీరింగ్ కార్మికులు వివిధ రూపాల్లో చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 12వ రోజుకు చేరిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం, దాని మంత్రి వర్గ ఉపసంఘం వ్యవహరించే తీరును బట్టి తాడోపేడో తేల్చుకునేందుకు మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ అన్నిరకాలుగా సిద్ధమైంది. అయితే పని బంద్ చేసి ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె, యూనియన్ నేతలు జరిపిన రాయభారాల నేపథ్యంలో సమ్మె తీవ్రత, వివిధ సెక్షన్లలో స్తంభించిన పని తీరు ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి చేరింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం, దాని మంత్రి వర్గ ఉపసంఘం, సిడిఎంఎ అధికారులు ఈ నెల 3న (మిగతా 2లో)



కార్మికుని కుటుంబానికి నగదు అందజేస్తున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింగరావు

ఐక్య పోరాటాలతో బిజెపి విధానాలను తిప్పికొట్టాలి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి-విజయవాడ

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలంటే కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. రైల్వే స్టేషన్ పార్సిల్ ఆఫీస్ ఆటో స్టాండ్ జనరల్ బాడీ విస్తృత స్థాయి సమావేశం బిఆర్‌టిఎస్ రోడ్డులోని సిఐటియు) కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ఆటో, మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మోటార్ రంగ కార్మికులంతా ఐక్యంగా రోడ్డు మీదకు వస్తే ప్రభుత్వాలు దిగొస్తాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంకార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా చట్టాలను మారుస్తుంటే చూస్తూ ఊరుకోకూడదని అన్నారు. కార్మికులు ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకోవడం కోసం యావత్తు కార్మిక వర్గం ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొనాలని కోరారు. సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పార్శిల్ ఆఫీసు రైల్టేసేషన్ ఆటో స్టాండ్ కార్మికులు పెద్దఎత్తున (మిగతా 2లో)



కృష్ణానదిలో బోటు నుంచి భవానీద్వీపాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లాలో పర్యాటక రంగాభివృద్ధికి అపార అవకాశాలున్న నేపథ్యంలో కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టి పెడుతున్నట్లు కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. భవానీ ద్వీపాన్ని కలెక్టర్ ఆదివారం సందర్శించారు. అక్కడ పర్యాటకులకు చేసిన ఏర్పాట్లను, సెల్ఫీ పాయింట్లు, మేజ్ గార్డెన్, బోటింగ్ పాయింట్లు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి మంచి అవకాశాలున్నాయన్నారు. ప్రత్యేక దార్శనిక ప్రణాళికతో పర్యాటక రంగ స్థూల విలువ (జీవీఏ)ను పెంచడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలో గాంధీహిల్, డా. బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం, బాపూ మ్యూజియం, మొగల్రాజపురం గుహలు, అక్కన్న మాదన్న గుహలు ఉన్నాయన్నారు. మైలవరం నియోజకవర్గం పరిధిలోని కొండపల్లి ఖిల్లాను దశల వారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జంగిల్ సఫారీ, బయోడైవర్సిటీ పార్కు, నేచర్ ట్రయల్స్ తదితరాల అభివృద్ధి ద్వారా (మిగతా 2లో)

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి శర్మిష్ఠ





ప్రజాశక్తి-కలెక్టరేట్ (కష్ణా): కృష్ణాజిల్లాలో సీజనల్ వ్యాధులు నివారించేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్.శర్మిష్ఠ తెలిపారు. కృష్ణాజిల్లాలో వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి ఆమె 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూతో తెలిపారు.

ప్రశ్న : వర్ష కాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు : వర్ష కాలం ప్రారంభమైందంటే సాధారణంగా జ్వరాలు మొదలౌతాయి. ఈ కాలంలో ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే జ్వరాల బారిన పడకుండా ఉండొచ్చు. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల ప్రబలే కారణాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండి కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. అలాగే ప్రజలకు అవగాహన కల్పించే చర్యలను తీసుకోవడం జరిగింది.

ప్రశ్న : ఏ జ్వరాలు ప్రబలే అవకాశం ఉంది, వాటికి కారణాలు ఏమిటి?

జవాబు : టైఫాయిడ్, డెంగీ, మలేరియా, అతిసార వంటివి ప్రబలే అవకాశం ఉంది. ఇవి ప్రబలడానికి ముఖ్య కారణం నీరు కలుషితం కావడం, దోమకాటు వంటివి ప్రధానంగా ఉంటాయి.

ప్రశ్న : వ్యాధులను గుర్తించడం ఎలా ?.

జవాబు : డెంగీ దోమకాటు ద్వారానే వస్తుంది. ఆకస్మిక జ్వరం, కీళ్లు, కండరాలు, కంటి లోపలి భాగంలో నొప్పులు ఉంటే డెంగీగా అనుమానించాలి. కొంతమందికి శరీరంపై ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ల నుంచి రక్తం వస్తుంది. దీనిని ఎలీసా పరీక్ష ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిర్ధారిస్తారు. టైఫాయిడ్ కలుషితమైన ఆహారం లేదా నీరు తీసుకోవడం ద్వారా వస్తుంది. తీవ్రమైన జ్వరం, వీపు, ఛాతీ, పొట్టపైన దద్దుర్లు వస్తాయి. చిన్నపిల్లల్లో విరేచనాలు, పెద్దవారిలో మలబద్ధకం, కడుపునొప్పి, తలనొప్పితో పాటు ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. పేగుల్లో పుండ్లు పడి తీవ్ర అస్వస్థతకు గురవుతారు. అతిసారం కలుషిత నీరు, కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల వస్తుంది. వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి లక్షణాలు ఉంటాయి. విపరీతమైన దాహం వేస్తూ నోరు ఎండిపోయి ఉంటుంది. చర్మం బిగుతుగా ఉండి, మూత్ర విసర్జన తగ్గిపోతుంది ఈ లక్షణాలు కనబడితే వెంటనే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి.

ప్రశ్న : నీరు కలుషితం కాకుండా ఎలాంటి చర్యలు చేపట్టారు?

జవాబు : వ్యాధుల ప్రభావితాన్ని తగ్గించే ప్రక్రియలో భాగంగా కొన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది. వైద్య ఆరోగ్య, పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా విభాగ శాఖలు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నాం. ఈ ప్రక్రియలో భాగంగా వారానికి ఒక సారి జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీలలో నీటి పరీక్షలు (మిగతా 2లో)

13న ఫ్లోర్ పెయింటింగ్ పోటీలు : కలెక్టర్



ప్రజాశక్తి-విజయాడ: కృష్ణాతీరంలో పర్యాటకులకు కొత్త అనుభూతులను పంచే లక్ష్యంతో ఈ నెల 13న హరిత బెరం పార్కులో ఫ్లోర్ పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ హరిత బెరం పార్కులో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొని అధికారులు, ఔత్సాహికులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం పెయింటింగ్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ ఆదివారం ఉదయం 6.30 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047, పీ4 (ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం) విధానం, సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, సేవ్ వాటర్, రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్, హరితాంధ్ర అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు అవార్డులతో సత్కరించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీలకు సంబంధించిన వివరాలకు 7075196840 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ అధికారి డా. రత్న ప్రియదర్శిని, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాని, ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ పి.కృష్ణచైతన్య పాల్గొన్నారు.

563 కుక్కలకు టీకాలు

విజయవాడ: ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ, పశుసంవర్ధక శాఖ, ఎన్టీఆర్ జిల్లా, జీవకారుణ్య సంస్థ, భవానీపురం సాయి బాబా సత్సంగ సేవ సమితి వారి సంయుక్త నిర్వహణలో ఆదివారం 563 కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేశారు. కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటరు, భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్య సంస్థ వద్ద ఈ కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా సంయుక్త సంచాలకులు డా.హనుమంతరావు, 52, 53వ డివిజన్ కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు, మహదేవు అప్పాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్లు గంగా భవాని, రామచంద్రా రెడ్డి, రవి కాంత్, శ్రీ లక్ష్మీ, 53వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మేకా కృష్ణశేఖర్, మురాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐలు ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష



ప్రజాశక్తి-విజయవాడ: ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష విజయవాడలోని మోడరన్ అకాడమీలో జరిగింది. ఈ పరీక్షకు సుమారు 50 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి 13వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి దడాల శేషయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష ఏ విధంగా రాయాలి, ఎలా చదవాలి అనే అంశం పై వివరించారు. ప్రశ్నకు జవాబు రాసే ముందు క్షుణ్ణంగా ప్రశ్నను అర్థం చేసుకోవాలని కోరారు. చట్టంలోని ఆయా సెక్షన్లను చదివేటప్పుడు వాటిని సులువుగా అర్థం, అవగాహన, ఆకళింపు చేసుకునే విధంగా అభ్యర్థులు తయారు కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాషా, మోడరన్ అకాడమీ చైర్మన్ సుంకర పాపారావు, ఐలు కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షుడు ఆలూరి సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావు, పరీక్ష నిర్వహణ ఆర్గనైజర్ శ్యామ్ సుందర్, అల్లం పద్మనాభం, నగర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యేశ్వరరావు, బొమ్మసాని రవి తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీకి ఇద్దరు నామినేషన్లు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు వైసిపికి చెందిన 1, 62 డివిజన్ల కార్పొరేటర్లు ఉద్దంటి సునీత, అలంపూరి విజయలక్ష్మి ఎన్నికల అధికారి, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) డాక్టర్ డి.చంద్రశేఖర్‌కు నామినేషన్లు అందజేశారు. ఎన్నికల నామినేషన్ దాఖలుకు ఏడో తేదీ ఆఖరు. ఇప్పటికే నలుగురు కార్పొరేటర్లు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ప్రస్తుతం ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేసిన సునీత, విజయలక్ష్మి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీని విఎంసిలోని తన ఛాంబర్‌లో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

మొదటిపేజీ తరువాయి

కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టి

మూలపాడు బటర్‌ఫ్లై పార్కు వద్ద 250 హెక్టార్ల ఎకో టూరిజం అభివృద్ధిని జిల్లా దార్శనిక ప్రణాళికలో పొందుపరచడం జరిగిందన్నారు. ఏపీటీడీసీ, బీఐటీసీ-భవానీ ద్వీపం అభివృద్ధితో కొత్త టూరిజం సర్క్యూట్లపైనా దృష్టి పెట్టినట్లు వివరించారు. కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే యాత్రికులు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, మధురానుభూతులతో తిరిగివెళ్లేలా టూరిజం సర్క్యూట్లను అందుబాటులోకి తేనున్నామని చెప్పారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని తిరుపతమ్మ దేవాలయం, తిరుమలగిరి ఆలయం, వేదాద్రి, శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి ఆలయం, తిరువూరు నియోజకవర్గంలో నెమలి వేణుగోపాలస్వామి టెంపుల్, మారెమ్మ టెంపుల్ వంటివి ఉన్నట్లు వివరించారు. పర్యాటకులకు రవాణాపరంగా ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఆర్‌టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు నడిపేలా చొరవ చూపనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కలెక్టర్ వెంట విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

బిజెపి విధానాలను తిప్పికొట్టాలి

పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆటో కార్మికుల సమస్యలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యంగా నిలవాలని కోరారు. అనంతరం పార్సిల్ ఆఫీస్ రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ (సిఐటియు) కమిటీ సభ్యులు బి.సన్యాసిరావు అనారోగ్యంతో చనిపోవడంతో భార్య లక్ష్మికి యూనియన్ నిధుల నుండి రూ.10 వేలు నర్సింగరావు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, నాయకులు పి.తిరుపతయ్య ఎం.కొండ జె.సూర్యనారాయణ బి.వెంకటేశ్వరరావు బి.లక్ష్మణ జి.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గడువు

యూనియన్ నేతలతో చర్చలు జరిపింది. వేతనాలు పెంచుతామని హామీనిచ్చింది. కానీ వారిచ్చిన హామీక నుగుణంగా నిర్దేశించిన గడువు ముగుస్తున్నా...ఎటువంటి స్పందన కనిపించక పోతుండటంతో ఇంజినీరింగ్ కార్మికులు, యూనియన్ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. మంత్రి వర్గం తీసుకునే నిర్ణయాన్ని బట్టి ఈ నెల 12 తేదీ అర్ధరాత్రి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల మందికి పైగా ఉన్న శానిటేషన్ కార్మికులను కూడా కలుపుకొని ఇంజినీరింగ్ కార్మికుల సమ్మెను ఉధృతం చేసి, ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకునేందుకు వివిధ రూపాల్లో ఉద్యమానికి రూపకల్పన చేసి సమ్మెను ముందుకు తీసుకెళ్లే పనిలో యూనియన్ ఉంది. గడిచిన ఈ 12 రోజుల కాలంలో పనులు బంద్ చేసి, ఎక్కడా వెనుకంజ వేయకుండా కార్మికులు వివిధ రూపాల్లో ఆందోళనను నిర్వహిస్తున్నారు. ఈ నెల 7వ తేదీన మానవహారాలు, 8న అర్ధనగ్న ప్రదర్శనలు, 9న మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ సమ్మె, 10వ తేదీన రౌండ్‌టేబుల్ సమావేశాలు, 11న మోటార్ బైక్, 12 వతేదీ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెకు కార్మికులు సిద్ధమయ్యారు. వర్షాకాలంలో పారిశుధ్య కార్మికులు సమ్మె బాటపడితే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారోగ్యం ప్రమాదంలో పడకముందే ప్రభుత్వం, దాని ఉపసంఘం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులతో పాటు నగర ప్రజలు కోరుతున్నారు.



గ్రంథావిష్కరణ

విజయవాడ: కళలను పోషించిన మహారాజులే ప్రజల హదయాల్లో స్థానం పొందారని ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం హోటల్ ఐలాపురంలో ప్రముఖ రచయిత, ప్రపంచ తెలుగు రచయితల సంఘం కార్యదర్శి డాక్టర్ జి.వి.పూర్ణచందు 150వ రచన 'భువనవిజయం-రాయలనాటి కథలు, గాథలు' గ్రంథావిష్కరణ సభ జరిగింది. ఎపి ప్రభుత్వం హై పవర్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, సమాచార హక్కు పూర్వ కమిషనర్ ఐలాపురం రాజా, ప్రముఖ సాహితీ విశ్లేషకులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

నిర్వహించడం జరుగుతుంది. ప్రతి బుధవారం పరీక్షలు చేస్తారు. శుక్రవారం ఫలితం వస్తుంది. దీంతో ఎక్కడైనా నీరు కలుషితం అయితే వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ప్రశ్న : ఈ ఏడాది ఇప్పటి వరకు ఎన్ని కేసులు నమోదయ్యాయి?

జవాబు : ఈ ఏడాది జనవరి నుండి జూన్ 30 వ తేదీ నాటికి డెంగీ 2, టైఫాయిడ్ 972, అతిసార 447 కేసులు జిల్లా వ్యాప్తంగా నమోదయ్యాయి. మలేరియా మాత్రం ఒక్క కేసు కూడా నమోదు కాలేదు.

ప్రశ్న : పాము కాటు కేసులు ఏమైనా నమోదయ్యాయా?

జవాబు : పాము కాటు మందులు అన్ని సమృద్ధిగా ఉన్నాయి. ఎలాంటి ఆందోళన అక్కర్లేదు. అలాగే జిల్లాలో అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో పెట్టాము. ఇప్పటి వరకు జిల్లాలో 202 కేసులు నమోదయ్యాయి కానీ ఎటువంటి మరణాలు సంభవించలేదు.

ప్రశ్న : ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జవాబు : సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. వివిధ రకాల జ్వరాలు, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత, దోమల నివారణ తదితర అంశాలపై కరపత్రాలు ముద్రించి ప్రజలకు పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీల వైద్యులకు ఆదేశాలు జారీ చేశాం. అన్ని గ్రామాల్లో నీటి పరీక్షలు నిర్వహిస్తున్నాం. ప్రజలు పరి శుభ్రత పాటించడం ద్వారా చాలా వ్యాధులకు దూరంగా ఉండొచ్చు. కాబట్టి ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ సూచనలు తప్పకుండా పాటించి వ్యాధుల బారిన పడకుండా ఉండాలి.

సమ్మెను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



ఉంగుటూరులో మాట్లాడుతున్న కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఉంగుటూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈనెల 9వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని సిఐటియు కష్ణా జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరావు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని మానికొండ సూర్యావతి శ్రామిక భవనంలో ప్రజాసంఘాల విస్తత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించటం కోసం దేశవ్యాప్తంగా 24వ సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతన చట్టం, ఈఎస్ఐ చట్టం, పిఎఫ్ చట్టం, గ్రాట్యూటీ చట్టం, కనీస వేతన చట్టం లాంటి వాటిని రూపుమాపి ఈ నాలుగు కోడ్ ల అమలు జరిపే కేంద్ర ప్రభుత్వ కుట్రను కార్మిక వర్గం గ్రహించాలని అన్నారు. ఇంత ప్రమాదకర విదానాలను ప్రతిఘటించేదానికి జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి వి లక్ష్మణస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా వెంకటేశ్వరావు, సిఐటియు ఉంగుటూరు మండల కార్యదర్శి కే రామరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గన్నవరంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మల్లంపల్లి ఆంజనేయులు, మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ,రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సిఐటియు ఆఫీసు నుండి లక్ష్మీపురం సెంటర్ మీదుగా మల్లేశ్వరం నటరాజ్ సినిమా వాళ్ళ సెంటర్ దుర్గ మహల్ సెంటర్ సంతబజారు ఎమ్మార్వో ఆఫీస్ వరకు జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కష్ణ,బొడ్డు నాగరాజు, రైతు సంఘం నాయకులు వెంట్రపాటి శ్యాము, బిల్డింగ్ వర్కర్ సీనియర్ నాయకులు కొమ్మలపాటి రవి, శేషుబాబు, గణేష్, కళ్యాణం బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు**ప్రజాశక్తి - పామర్రు :** సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు టి. చంద్రపాల్ పిలుపు ఇచ్చారు. మండలం సిఐటియు మండలం విస్తత సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 17 మందితో మండల కన్వీనియం కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా ఓ


బంటుమిల్లి మండలంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

గంగాధర్. కో కన్వీనర్గా ఇంటి రాజు, కే. ఉమారాణి,ే s.సునీల్, వేము పెదబాబు, టి.రాజశేఖర్, నాగ సావిత్రి, అంజమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** ఆదివారం గుడివాడ పట్టణంలో బైక్ ర్యాలీ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణంలోని పుర వీధులలో బైక్ ర్యాలీతో వెళ్ళి కార్మికులను కలిసి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, నాయకులు పి రజిని, ఆర్ కొండ, ఏ విజయకుమార్, నాగేంద్ర , లక్ష్మీ జి, బండి శ్రీను, ఎలీషా రావు తదితరులు పాల్గొన్నారు. మొవ్వ : దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు వై. నరసింహారావు అన్నారు. సమ్మె ప్రచారంలో భాగంగా మొవ్వలో కొడాలి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్మిక సంఘాల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం 16 మందితో సిఐటియు మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా కొడాలి శ్రీనివాసరావు, కోకన్వీనర్‌గా కాకి రాజశేఖర్‌ను ఎన్నుకున్నారు. మండల నాయకులు సిమెచ్ సుబ్రమ్మణ్యం,మధ్యాహ్న భోజన సంఘం నాయకురాలు ఎస్తేర్ రాణి, అంగన్‌వాడీ నాయకురాలు లక్ష్మీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీలం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



బైక్‌ల చోరీ కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-ఉంగుటూరు : వేర్వేరు దొంగాతనాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తి, ముగ్గురు బాలురును అరెస్ట్ చేసి వారి నుండి సుమారు 10 లక్షల విలువైన ఐదు మోటార్ సైకిళ్ళు, స్వాధీనం చేసుకున్నామని గన్నవరం సీఐ శివప్రసాద్ అన్నారు. ఆదివారం ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 25వ తేదీ రాత్రి సమయంలో వేంపాడు గ్రామంలో తుల్లిమిల్లీ సీతారామయ్య తన బైక్‌ను ఇంటివద్ద వరండా లో పార్క్ చేయగా దొంగిలించుకుపోయారని ఫిర్యాదు చేశారన్నారు. బైక్ చోరీల నేపథ్యంలో ఒక ప్రత్యేక టీం ఏర్పరిచి గాలింపు చర్యలు చేపట్టగా పెద్దపారుపూడి గ్రామానికి చెందిన ముత్యాల మనోజ్ కుమార్, మరో ముగ్గురు బాలలు బైక్‌లు చోరీలు చేస్తున్నట్లు తేలిందన్నారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వేంపాడులో చోరీ చేసిన ఒక మోటార్ సైకిల్‌తో పాటుగా గతంలో గుంటూరు, కంకిపాడు ప్రాంతాలలో చోరీ చేసిన మరో నాలుగు మోటార్ సైకిళ్ళను స్వాదీనం చేసుకున్నామన్నారు. అత్యధిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను అరెస్టు చేసిన ఉంగుటూరు ఎస్ఐ గోవింద్, సిబ్బంది గరికే నాగరాజు, మట్టా నవీన్ బాబు, నిమ్మకురి దిలీప్ కుమార్‌లకు అభినందనలు తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తిలి-గన్నవరం : గన్నవరం పంచాయతీలో సిమెంట్ రోడ్డు అభివద్ధికి కషి చేస్తున్నట్లు సర్పంచ్ నిడమర్తి సౌజన్య తెలిపారు. ఆదివారం గన్నవరం దళితవాడ సిఎస్ఐ చర్చి బజార్ లో వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు క్వాలిటీగా జరిగేలా చూడాలని కాంట్రాక్టర్‌కు చెప్పారు. వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎస్సీ సెల్ నాయకులు నిడమర్తి నాగేశ్వరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం, నడకుదురు గ్రామానికి చెందిన జంపాన ఉమా శ్రీనివాసరావు ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను వైయస్సార్ పార్టీ యువ నాయకులు సింహాద్రి వికాస్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్ని విధాల పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడకుదురు గ్రామ సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మండలంలోని ఆకులమన్నాడుకు చెందిన నిరుపేద విద్యార్థి అబ్దుల్ ఇమ్రాన్‌కు నగరానికి చెందిన హ్యూమానిటీ ఫౌండేషన్, రోటరీ క్లబ్ కలసి ఆదివారం ల్యాప్‌టాప్ అందజేశాయి. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న ఇమ్రాన్ తల్లి అభ్యర్థన మేరకు స్వచ్ఛంద సంస్థ స్పందించి ల్యాప్‌టాప్ అందజేయడం సంతోషమైన విషయమని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సత్య బాపిరాజు అభినందించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలు లాప్టాప్ ను కమిషనర్ చేతుల మీదగా అందజేశారు. మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్,


విద్యార్థికి ల్యాప్‌టాప్ అందిస్తున్న దృశ్యం

హ్యూమానిటీ అధ్యక్షురాలు షైక్ నూర్జహాన్ బేగం, ట్రెజరర్ షైక్ నాగూర్ హుస్సేన్, రోటరీ పబ్లిక్ ఇమేజ్ చైర్ పర్సన్ అజమాతున్నిసా పాల్గొన్నారు..

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పదిమందికి జరిమానా

ప్రజాశక్తి- నందివాడ : మండలంలోని ఈ నెలలో జరిగిన డ్రంక్ అండ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మందిని అరెస్టు చేయగా నిందితులు ఒక్కొ క్కరికి పదివేల రూపాయల చొప్పున లక్ష రూపాయలు న్యాయస్థానం జరిమానా విధించినట్లు ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడుపరాదని వాచ్చరించారు.

రోడ్లపై వేగ నియంత్రణ పాటించాలి : సిఐ



ప్రజాశక్తి-అవనిగడ్డ : హైవేపై వాహనదారులు కచ్చితంగా వేగ నియంత్రణ పాటించాలని అవనిగడ్డ సీఐ యువకుమార్ సూచించారు. శనివారం మండల పరిది .లోని పులిగడ్డ చౌరస్తా, మోపిదేవి మలుపు ,పెను మూడి వారధివైపు వేగ నియంత్రణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రమ్ములు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ విలేకరులతో మాట్లాడుతూ జాతీయ రహదారిపై లారీలు, కంటైనర్లు, కార్లు ద్విచక్ర వాహనాలు మితిమీరిన వేగంతో వెళ్లకుండా ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎస్సై శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు


ప్రజాశక్తి-ఘంటసాల : మండల పరిధిలోని వేములపల్లి గ్రామంలో ప్రధాన రహదారికివైపులా చెత్తచెదారం, పెంట పోగులు, ఇతర వ్యర్థాలు వేయటంతో రహదారి ఆక్రమణకు గుర్రై ఇబ్బందికరంగా మారింది. ఈ విషయం గమనించి గ్రామపంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మూడు రోజులపాటు శ్రమించి రహదారికిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయటంతోపాటు పెంటపోగులు, ముళ్లకంపలు, ఇతర వ్యర్థాలను తొలగించింది. గ్రామ ప్రముఖులు సూర్యదేవర సాంబశివరావు సహకారంతో పంచాయతీ కార్యదర్శి ఆర్.సురేష్ పర్యవేక్షణలో వేములపల్లి బస్టాండ్ ప్రధాన రహదారి నుంచి పెద్ద వంతెన వరకు సుమారు 2 కిలోమీటర్ల పొడవునా ఈ పనులు చేపట్టారు. ప్రొక్లైనర్ సహాయంతో వ్యర్థాలను తొలగించి ట్రాక్టర్ లో తరలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ప్రధాన రహదారికిరువైపులా చెత్తాచెదారాలు, ఇతర వ్యర్థాలను ప్రజలు వేయరాదని తెలిపారు. గ్రామస్థుల సహకారం తోనే గ్రామాభివద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

ఏడాది సుపరిపాలనపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - పామర్రు : ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా పామర్రు బాబుజిపేటలో సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ-అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే వారికి ప్రచార కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కష్ణ జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పట్టణ టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మంతెన రామాంజనేయులు, మాజీ కార్యదర్శి వీరంకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** క్లస్టర్ ఇన్చార్జి దేవినేని రాజా, కీలక నేత తుమ్మలపల్లి హరికృష్ణ, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి నేతలు ఇంటింటికి తిరిగి ఏడాది సుపరిపాలనపై కరపత్రాలను పంపిణీ చేస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జి వీరంకి శ్యామ్, నేతలు పులి శ్రీనివాసరావు, పచ్చిపాల రాజా, యేనుగ జయ, కొండా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బంటుమిల్లి మండలం కొర్లపాడు గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటినీ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు, అభివద్ధి పనుల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు కోనపరెడ్డి వీరబాబు, డిసి చైర్మన్ బుర్ర కాశి కొర్లపాడు ప్రెసిడెంట్ అట్లూరి రమేష్ పాల్గొన్నారు..


కంకిపాడు మండలంలో కరపత్రాలు పంచుతున్న నాయకులు

గుడివాడ టుటౌన్ సిఐగా హనీష్ బాధ్యతల స్వీకారం



ప్రజాశక్తి - గుడివాడ : టూటౌన్ సీఐగా జెఆర్‌కె హనీష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన సిఐ నాగప్రసాద్ ఏలూరు రేంజ్ విఆర్‌కు వెళ్ళారు. విజయవాడ కంట్రోల్ రూమ్ సీఐగా పనిచేస్తున్న హనీష్ సాధారణ బదిలీలలో భాగంగా గుడివాడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిఐ హనీష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రధాన భూమిక పోషిస్తూ, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తానని చెప్పారు.

కొనసాగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

విజయవాడలో ఒంటి మోకాలిపై నిలబడి... నందిగామలో చెవిలో పువ్వు, చేతిలో ప్లేటుతో నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ (వాటర్, పార్క్, వెహికల్ డిపో మెకానికల్, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్) కార్మికుల జీతాలు పెంచాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజయవాడ నగరం నిరవధిక సమ్మె 12వ రోజు దిగ్విజయంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఒంటి మోకాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ 12 రోజులు పెద్ద కాలం కాదు కానీ ప్రభుత్వ అధికారులు అనుకోవచ్చు కానీ 12 రోజులు జీతం వదిలిపెట్టి 12 రోజులు పని ప్రదేశం వదిలిపెట్టి, 12 రోజులపాటు నిరవధిక సమ్మె చేయడం అంటే మామూలు విషయం కాదు, వీళ్ళ బాధ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు అర్థం చేసుకోవడానికి ఇంకా ఎంతకాలం పడుతుందని అడుగుతున్నాం, నాలుగు రోజుల వ్యవధి అడిగారని, అయినా ఇచ్చామన్నారు. 12వ తారీకు వరకు ఇచ్చామన్నారు. 12 తారీకున సానుకూలంగా సమస్య పరిష్కారం కాకపోతే తర్వాత మున్సిపల్ రంగం కార్మికులు అందరూ కూడా సమ్మెలోకి దిగుతారని చెప్పామన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు ఛార్జీలు, గ్యాస్ ధరలు, నీటి ఛార్జీలు, డ్రైనేజీ ఛార్జీలు, పెరుగుతున్నాయని, స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలు, కార్మికులు నడ్డి విరుస్తున్నారని అన్నారు. దీనంతటికీ కారణం ప్రభుత్వం, ప్రభుత్వం ఇచ్చే జీతం గొర్రె తోకంత అనేలా ఉన్నాయన్నారు. రూ.400 లు వచ్చే కరెంటు బిల్లు రూ.1500లు వస్తుందన్నారు. వెంటనే జీతాలు పెంచేలా ప్రభుత్వం అధికారులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా వెహికల్ డిపో ప్రధాన కార్యదర్శి జె నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర కోశాధికారి డి.స్టీఫెన్ బాబు, వాటర్ సెక్షన్ బాధ్యులు నల్ల శ్రీను, సైదులు,నారాయణ, శివ,రవి, వెహికల్ డిపో మెకానికులు దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, ప్రసాద్, భాష పార్క్ సెక్షన్ బాధ్యులు టీ చిన్న, వెంకట్రావు, కృష్ణవేణి, స్వరూప నగర ఉపాధ్యక్షురాలు టి.తిరుపతమ్మ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్ ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

చెవిలో పువ్వు, చెతిలో ప్లేట్‌తో కార్మికులు నిరసన

నందిగామ : నందిగామలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నందిగామ మున్సిపల్ కార్యాలయం ఎదుట 2వ రోజు చెవిలో పూవు చెతిలో ప్లేట్, తో కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మద్దతు తెలియజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులందరికీ జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు వయోపరిమితి 62 సంవత్సరాల పెంచాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఇంజనీరింగ్ కార్మికులు ప్రమాదం జరిగితే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 12వ తారీకు లోపు ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే 12వ తేదీ అర్ధరాత్రి నుండి సమ్మె బాట పట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు పరిమి రవి అధ్యక్షులు, కార్యదర్శి శ్రావణ్ కుమార్, కోశాధికారి కండెల శీను, సహాయ కార్యదర్శి దారెల్లి అశోక్, వంశీ, రవి, పాల్గొన్నారు.


విజయవాడలో ఒంటికాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న కార్మికులు


నందిగామలో చెవిలో పువ్వు, చేతిలో ఖాళీ ప్లేటుతో నిరసన తెలుపుతున్న కార్మికులు



అందుబాటులోకి మహాప్రస్థాన రథం

ప్రజాశక్తి - గంపలగూడెం : గ్రామంలో మృతదేహాలను మానవశక్తితో తరలించే పరిస్థితులు రోజురోజుకు క్షీణించడాన్ని గమనిస్తున్నాం. గంపలగూడెం టౌనుకు చెందిన కాపు సంఘం ఈ పుణ్యకార్యానికి శ్రీకారం చుట్టింది. ఆరు లక్షలతో మహాప్రస్థాన (మృత దేహాలను తరలించే వాహనం) రథం, వాహనానికి అవసరమైన సంరక్షణ షెడ్డు ఏర్పాటు అయింది. దీనితో మానవ శక్తి తగ్గిన పరిస్థితుల్లో ఈ రథాన్ని కుల, మత రహితంగా, ఉపయోగించుకోవచ్చు. అన్ని ఖర్చులతో కలిపి రూ.2,500లు చెల్లిస్తే, సరిపోతుందని సమాచారం. కాగా, ఈ వాహనం ఆదివారం ప్రారంభమై అందుబాటులోకి వచ్చినట్లు సంఘం పేర్కొంది.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని సత్యసాయి మందిరంలో ఆదివారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 230 మంది పరీక్షలు చేయించుకోగా 115 మందికి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. 35 మందిని శస్త్ర చికిత్స కోసం పెదకాకానిలోని శంకర్ నేత్రాలయానికి పంపించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తాడేపల్లి సోమేశ్వరరావు, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ చిట్టూరి కొండ, చలసాని సత్యనారాయణ పాల్గొన్నారు.


కృష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

9న కృష్ణయ్య సంతాప సభ

విజయవాడ : ఇటీవల మృతిచెందిన మధురానగర్ సీనియర్ పార్టీ సభ్యుడు వై.కృష్ణయ్య సంతాప సభ 9న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మధురానగర్ డివిజన్ శాఖ సమావేశం సందర్భంగా కృష్ణయ్య చిత్రపటానికి సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు డివిజన్ ఆర్గనైజర్ పి.కృష్ణమూర్తి పూలమాలవేసి నివాళులర్పించారు. కృష్ణయ్య తను జీవితాంతం ప్రజాసేవకే అంకితమయ్యారని మధురానగర్ ప్రాంతంలో సిపిఎం వ్యాప్తికి అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. సంతాప సభ ఆయన నివాసం తుంగం రాములు వీధి పప్పుల మిల్లు సెంటర్ వద్ద జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మధురానగర్ కార్యదర్శి బి.శివప్రసాద్ (చిన్న) వై.శశిరేఖ, వై.కొండలరావు, వై.మురళి, బి.విజయ కుమారి పాల్గొన్నారు.


స్టెయిన్‌లెస్ స్టీల్ స్క్రీన్ ఏర్పాటు

విజయవాడ : గణపతిరావు రోడ్డు కృష్ణవేణి మార్కెట్ వద్ద సుమారు రూ.30 లక్షల విలువైన మోటార్‌తో కూడిన స్టెయిన్‌లెస్ స్టీల్ స్క్రీన్ అవుట్ ఫాల్ డ్రైన్ వద్ద ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన పనులను ఆదివారం ప్రాజెక్టు డిఇ బూసి రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గారావుతో కలిసి పరిశీలించారు. ఈ పని పూర్తి అయితే డ్రైన్ వీధి, బిఆర్‌పి రోడ్డు, గాంధీ హిల్ రైల్వే ట్రాక్ కిందకు చెత్త చేరకుండా, 53వ డివిజన్ ప్రజలకు దుర్వాసన తదితర ఇబ్బం దులు తొలగుతా యన్నారు. నగర ప్రజలు రోడ్డు మీద, కాల్వల్లో చెత్త వేయకుండా సాఫీగా మురుగునీరు పారుదలకు సహకరించాలని, మనం అనారోగ్యం పాలవకుండా చైతన్య వంతంగా వ్యవహరించాలని కోరుతున్నారు.



బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయంలో జిల్లా ఎస్సి సెల్ విభాగం అధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్సి సెల్ నాయకులు పార్టీ నేతలతో కలిసి జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బుదాల శ్రీనివాసరావు, పశ్చిమ ఎస్సి సెల్ అధ్యక్షులు గంపల నవీన్ కుమార్, ఎస్సి సెల్ నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** గొప్ప సంఘ సంస్కర్త దళిత ఆణిముత్యం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం అని డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ వర్ధంతి సందర్భంగా కొండపల్లి కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. **ఇబ్రహీంపట్నం :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కాలనీ కూడలి వద్ద, తదనంతరం శక్తి నగర్ ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ పార్టీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు నివాళులర్పించారు. **విస్సన్నపేట :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను వేరువేరుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **మైలవరం :** ,మైలవరం లో విగ్నేశ్వర హెూటల్ ఎదురుగా వున్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు టిడిపి ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం బాబు జగజ్జీవన్ రావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. **రెడ్డిగూడెం :** మండల పరిధిలోని నాగులూరు గ్రామం, డాక్టర్ బాబూజగజ్జీవన్ రాం నగర్‌లో భారత దేశ మొదటి ఉప ప్రధాని డాక్టర్ బాబూజగజ్జీవన్ వర్ధంతి వేడుకలు వైసిపి ఎస్సీ సెల్ నాయకుడు మట్టకొయ్య రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూజగజ్జీవన్ రాం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండల కష్ణకుమారి, కూటమినేతలు బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు ఏచూరి రామకృష్ణ, కార్యదర్శి కాసర్ల లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


విజయవాడలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

కుక్కలకు టీకాలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రపంచ జునోసిస్ దినం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ, పశుసంవర్ధక శాఖ, జిల్లా, జీవకారుణ్య సంస్థ, భవానీపురం, సాయి బాబా సత్సంగ సేవ సమితి వారి సంయుక్త నిర్వహణలో 563 వీధి కుక్కలకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు ఆదివారం వేశారు. కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటరు, భవానీపురం ఐరన్ యార్డులోని జీవకారుణ్య సంస్థ వద్ద ఈ కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా సంయుక్త సంచాలకులు డా.హనుమంతరావు, 52,53వ డివిజన్ కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వర రావు, మహదేవు అప్పాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ పశు పక్ష్యాదుల నుండి మనుషులకు, మనుషుల నుండి జంతువులకు సహజంగా వ్యాప్తి చెందే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు, సంక్రమిత వ్యాధులు అంటారన్నారు. డాక్టర్ వెంకటేశ్వరరావు, సహాయ సంచాలకులు వ్యాక్సిన్ గురించి వివరించారు. తెలిపారు. అనంతరం పెంపుడు కుక్కలకు వ్యాధి నివారణ టీకాలను వేశారు. 52వ డివిజన్ కార్పొరేటర్, ఉమ్మడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వీధి కుక్కల పట్ల ఎలా వ్యవహరించాలో, ర్యాబిస్‌పై అవగాహన పెంచుకోవడం తెలుగులో అందరికి తెలియచేసే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ వారు తయారు చేసిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.హెచ్.ఓ 1 డాక్టర్ అన్నపూర్ణ, నవోదయ వెట్ సొసైటీ వెటర్నరీ డాక్టర్లు డాక్టర్ గంగా భవానీ, డాక్టర్ రామచంద్రారెడ్డి, సాయికృష్ణ డాక్టర్ రవి కాంత్, డాక్టర్ లక్ష్మీ, 53వ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, విఎంసి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.బి.సోమ శేఖర్ రెడ్డి తెలిపారు.


కుక్కలకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి యాత్రికులు తెల్లవారుజామునే విచ్చేసి కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానంలో అన్నదానం నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) శ్రీ స్వామిని దర్శించుకున్నారు.

స్వామికి యాత్రికులు సమర్పించిన వస్త్రాలకు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలంలో విక్రయించగా దేవస్థానానికి రూ.49,300 లు ఆదాయం సమకూరిందని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.



ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులతో ట్రస్ట్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, సర్పంచ్ సురేష్ రెడ్డి

విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : తుమ్మూరు పిచ్చిరెడ్డి మెమోరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం మండలంలోని బోళ్లపాడు ట్రస్ట్ కార్యాలయంలో నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తుమ్మూరు సురేష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాలుగా ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడంతోపాటు గ్రామ ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకు ఉచిత వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం విశేష సేవలు అందిస్తున్న ట్రస్టు ప్రతినిధులకు గ్రామం తరపున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. సేవకు ప్రతిరూపంగా ట్రస్టు ముందుకు సాగడం విద్యార్థుల ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి దోహదపడుతుందని అభిప్రాయ వ్యక్తం చేశారు. ట్రస్ట్ చైర్మన్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు తుమ్మూరు నాగేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ తుమ్మూరు గంగరత్నం, గ్రామ పెద్దలు తుమ్మూరు కష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కోడూరు ఆరోగ్య కేంద్రం

పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలని వినతి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వాతంత్రపురం గ్రామంలో 24 గంటలు సర్వీస్ గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏడాది నుంచి పర్మినెంట్ వైద్యులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి మందపాకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శిరీష ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇద్దరు వైద్యులు ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఒక్కరు కూడా పర్మినెంట్ వైద్యులు లేకపోవడంతో పగటిపూట వైద్యం అందుబాటులో ఉన్న సాయంత్రం, అర్ధరాత్రి సమయాలలో పాము కాటు, ఇతరత్రా ఎమర్జెన్సీ వైద్యం అందడం లేదని కోడూరు గ్రామపంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య శాఖ అధికారులు చొరవ తీసుకుని స్వతంత్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు పర్మినెంట్ వైద్యులను ఏర్పాటు చేయాలని కోడూరు గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

పౌష్టికాహారం అందించడం లేదు

- గర్భిణులు, బాలింతల ఆవేదన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : గరికపర్రు దక్షిణ దళితవాడలో అంగన్వాడీ సెంటర్ నుండి పౌష్టికాహారం తమకు అందడం లేదని గర్భవతులు, బాలింతలు మీడియాకు తెలిపారు. గర్భవతి కె. నాగరత్నం, బాలింత ఖమ్మం దీప్తి తమకు మూడు నెలలనుండి పౌష్టికాహారం బియ్యం, కందిపప్పు, నూనె ఏమి ఇవ్వడం లేదని తెలిపారు. మీటింగులుపెట్టిన ప్రతి సారి అంగన్వాడి వారు స్టాల్స్ నిర్వహించి వారి వంటకాలు అందరికి రుచులు చూపిస్తారనీ,. గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం అందించేది అంగన్వాడీ అన్న రీతిలో ఉపన్యాసాలు చెబుతారు కానీ మే, జూన్, జూలై నెలలో తమకు రావాల్సిన బియ్యం, కందిపప్పు, నూనె అంగన్వాడి సెంటర్ నుంచి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. తమతో పాటు ఇంకో నలుగురు బాలింతలకు కూడా రావడం లేదని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తమకు పౌష్టికహారం అందేలా చూడాలి అని కోరారు.



గరికపర్రు అంగన్‌వాడీ కేంద్రం

డీలర్ స్టాక్ రాలేదన్నారు

అంగన్వాడీ కార్యకర్త లావణ్య

తన అంగన్వాడీ కేంద్రానికి రావాల్సిన బాలింతలు, గర్భవతుల కు ఇవ్వవలసిన బియ్యం, నూనె, కందిపప్పు స్టాక్ రావడం లేదని డీలర్ ప్రభాకర్ చెబుతున్నాడని, మూడు నెలలనుంచి ఇవ్వడంలేదని అందుకే వీరికి అందించలేక పోతున్నానని కార్యకర్త లావణ్య తెలిపారు. ఈవిషయంపై తహసీల్దార్ కుసుమ కుమారికి లెటర్ రూపంలో కూడా తెలియపర్చానని అన్నారు. తన శాఖలోని పై అధికారుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తెలియపర్చానని తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో ఉన్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదానానికి ఆదివారం 10,116 రూపాయలు, గోశాలకి గడ్డి నిమిత్తం 10,116 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలియజేశారు. రేపల్లె గ్రామ వాస్తవ్యులు డి. రాము , ఝాన్సీ రాణి దంపతులు డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకి అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు.

మంచి నీళ్ల జగ్గులు, గ్లాసులు వితరణ : అలాగే నిత్యాన్న దానశాలకు అశ్వరావు పాలెంకు చెందిన కీర్తిశేషులు పంద్రాజు నాగేశ్వరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు పంద్రాజు వెంకట సాయి శివరావు 12 మంచినీళ్ళ జగ్గులు అందజేశారు. కొత్తపేటకు చెందిన కీర్తిశేషులు దేవన బోయిన రేణుకయ్య జ్ఞాపకార్థం కుమార్తె లు దివ్య వెంకట కుమారి, నిశాంత్ కుమారి 400 మంచినీళ్ళ గ్లాసులు అందజేశారు.



21న చలో విజయవాడను జయప్రదం చేయండి

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న జూనియర్ లైన్మెన్ గ్రేడ్-2ల సమస్యల పరిష్కారం కొరకు జులై 21వ తారీకున నిర్వహిస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్, అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి కే. హేమకుమార్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా కాలంగా విద్యుత్ సంస్థలో జూనియర్ లైన్మెన్ గ్రేడ్-2లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కొరకు అనేక సార్లు విద్యుత్ యాజమాన్యం దష్టికి, ప్రభుత్వం దష్టికి తీసుకువచ్చిన ఎలాంటి ఫలితం లేదన్నారు. విద్యుత్ యాజమాన్యం తమకు నచ్చిన యూనియన్లతో చర్చిస్తున్నామని చెప్పి తూతు మంత్రంగా సమావేశాలు నిర్వహించి మభ్యపెడుతున్నారే తప్ప ఏసమస్యకూ పరిష్కారం చూపడం లేదన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : చదువు ద్వారా ఏదైనా సాధించవచ్చని నిరూపించిన వ్యక్తులలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవనరామ్‌లు ముందు వరుసలో ఉంటారని, బాబు జగజ్జీవన రామ్ సంక్షేమ సంఘం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయమని 1టౌన్ సిఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎన్‌జీవో హూమ్‌లో బాబూ జగజ్జీవన్‌రావ్ 39వ వర్ధంతిని పురస్కరించుకుని 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులకు రూ.5వేలు చొప్పున ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటి తాహశీల్ధార్ పిఎల్‌ఎన్ రాజకుమారి, మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవి, సర్పంచ్ రాధాకృష్ణ, ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, టిడిపి నాయకులు అందుగుల ఏసుపాదం, లెక్చరర్ విజయకుమార్‌లు పాల్గొని విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.



నగదు బహుమతులు అందిస్తున్న దృశ్యం





శాకాంబరి అలంకారంలో కొండలమ్మ అమ్మవారు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆషాడమాసం సంద ర్భంగా అమ్మవార్లకు శాకాంబరి అలంకారం ఆదివారం ఘనంగా జరిగింది. అమ్మవారికి మొత్తము సుమారు 12 టన్నుల వివిధ రకములైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో శాకాంబరి అలంకారణ చేశారు. శ్రీ అమ్మవారిని సుమారు 30 వేల పైగా యాత్రికులు దర్శించుకున్నారు . అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేశారు. ఆలయం వద్ద ఏ విధమైన అసౌకర్యాలు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వి.వి సత్యనారాయణ , వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు.



తిరుపతమ్మ ఆలయంలో ఆషాడం వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం చెంచుల కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య సమేత దేవస్థానానికి ఆషాడం సందర్భంగా ఆదివారం గన్నవరం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆషాడం సారె సమర్పించారు. మంగళ వాయిద్యాలతో వేడుకలు జరిపారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చిమట గంగాధరరావు, చిమట రవి వర్మ, పటాపంచుల సాంబశివరావు, చిమట నాగభూషణం, పిన్ని బోయిన రమేష్, చెన్ను బాబి, చిమట గోపి, ఢిల్లీ శ్రీనివాసరావు, తులిమిల్లి గోపి, గుడి ధర్మకర్త చిమట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో డ్యూయల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : రోజుకోమాట పూటకో విధానంలా ఉన్నత విద్యామండలి తీరు ఉందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కృష్ణా జిల్లా కార్యదర్శి ఎస్.సమరం ఎద్దేవా చేశారు. ఆదివారం ఉన్నత విద్య మండలి తీరుపై ఆయన మాట్లాడుతూ డ్యూయల్ డిగ్రీ విధానం అమలు పరుస్తున్నామని ఉత్తర్వులు ఇచ్చి ఆచరణలోకి వెళ్లకుండానే రివ్యూ జరిపి సింగిల్ మేజర్ విధానమే కొనసాగిస్తామని చెప్పడం హాస్యస్పదం అన్నారు. గత ప్రభుత్వ విధానాలను నిలదీసిన విద్యాశాఖ మంత్రి లోకేష్ నేడు అదే బాటలో అడుగులు వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న స్టేక్ హెూల్డర్స్‌తో సంప్రదించకుండా ఇష్టానుసారంగా పూటకో నిర్ణయం చేయడం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమేనని దుయ్యబట్టారు. ఉన్నత విద్యా మండలి గతంలో చేసిన నిర్ణయానికి అనుగుణంగా డిగ్రీలో డ్యూయల్ మేజర్ కొనసాగించాలని డిమాండ్ చేసారు.



ఈవిఆర్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం



మాట్లాడుతున్న ఆసుపత్రి బృందం

ప్రజాశక్తి - గుడివాడ : తమ ఆస్పత్రిలో అరుదైన బ్లాడర్ కాన్సర్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామని ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిఈవో ఈడ్పుగంటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం గుడివాడలోని ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ ఆసుపత్రి వైద్య బందం మరో కీలక విజయాన్ని సాధించిందని, అరుదుగా కనిపించే బ్లాడర్ కాన్సర్ కేసులో క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిందన్నారు. రోగికి మసిల్ ఇన్వేసివ్ బ్లాడర్ కార్సినోమా అని నిర్ధారణ అవ్వడంతో ఆయనకు రాడికల్ సిస్టోప్రోస్టాటెక్టమీ, ఇలియో ఇలియల్ అనాస్టోమోసిస్, బైలాటెరల్ పెల్విక్ లింఫ్ నోడ్ డిసెక్షన్(పిఎల్ఎన్‌డి), ఇలియల్ కండక్ట్ డైవెర్షన్ తదితర శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. అనంతరం కొనసాగిన ఈ శస్త్రచికిత్స సుమారు 9 గంటల పాటు జరిగిందన్నారు. ఆశ్చర్యకరంగా, రోగి ఆపరేషన్ జరిగిన మరుసటి రోజే నడక ప్రారంభి ంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగా మెరుగవుతూ డిశ్చార్జ్‌కు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవిఆర్ ఆసుపత్రి వైద్యులు రేవంత్ కుమార్, ఈడ్పుగంటి రాజ్యలక్ష్మీ, సందీప్, అమృత, మౌనిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మద్దులపర్వలో ఫాగింగ్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మద్దులపర్వ గ్రామంలో సీజనల్ వ్యాధులు, దోమలు నియంత్రణ ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా, పొగమందు (పైరీత్రిమ్ ఆయిల్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు నాగేశ్వరరావు, ప్రతాప్, మహిళా ఆరోగ్యకార్యకర్త వెంకటేశ్వరమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం చిట్టేల గ్రామంలో కోడి పందాల శిబిరంపై దాడిచేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. గ్రామంలో పందాలు వేస్తున్నారన్న సమాచారం మేరకు ఆదివారం సిబ్బందితో వెళ్లి దాడిచేసి నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.500 లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని తెలిపారు.

విరాళం



ప్రజాశక్తి - వత్సవాయి : గుంటూరు వాస్తవ్యులు జొన్నలగడ్డ గ్రామానికి చెందిన ఇమడా బత్తుని సురేష్ బాబు, విజయ లక్ష్మి దంపతులు అమ్మవారి నిత్యాన్న దాన పథకానికి రూ.10,116లు విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి స్వామివారి అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వత్సవాయి : తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్న మండవ గ్రామస్తులు నలుగురు వ్యక్తులు మునేరులో ఈతకు వెళ్లి ఒకే కుటుంబానికి చెందిన నందకిశోర్, నాగగోపి అనే ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా బాధిత కుటుంబానికి టిడిపి యువ నాయకులు దారెల్లి చిరంజీవి ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో ఆదిమల్ల శీను, రాయల నరేష్, మాడుగుల ఏసోబు, మాడుగుల మధు, శ్రీకాంత్ తదితరులున్నారు.

పోలంపల్లి ప్రాజెక్టును ఆధునీకరించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నియోజకవర్గంలోని వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద మునేటిపై నిర్మించిన పోలంపల్లి ప్రాజెక్టును ఆధునీకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే పోలంపల్లి ప్రాజెక్టును ఆధునీకరించడంతో పాటు వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని కూడా మరమ్మతులు చేసి రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని కోరారు. కార్మిక సంక్షేమ బోర్డును అభివద్ధి చేసి నిధులు కేటాయించి కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన 13 రకాల పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కమిటీని ప్రకటించారు. 13 మందిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా అంబోజి శివాజీ, సహాయ కార్యదర్శులుగా కనకపుడి బాబురావు, పోతుపాక వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులుగా న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు, తదితరులను ఎన్నుకున్నారు.

పదవి ఇచ్చినట్టే ఇచ్చి వేరొకరి నియామకం

ప్రజాశక్తి - తిరువూరు : టిడిపి మండల అధ్యక్ష పదవిని ఇచ్చినట్టే ఇచ్చి మరొకరికి ఇచ్చి తనను ఎమ్మెల్యే మోసం చేశారని తిరువూరు మండలం, రోలుపడి శివారు రాజీవ్ నగర్‌కు చెందిన మేకల వేణుబాబు అవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 3న విజయవాడ ఎంపీ కార్యాలయంలో తిరువూరు మండల నాయకులు గద్దె వెంకటేశ్వరరావు, వెదురు వెంకట నర్సిరెడ్డి, దుబ్బాకు వెంకటేశ్వరరావు, దొడ్డ మాధవరావు, కిలారు రమేష్, నెకళ్ళపు శ్రీనివాసరావు, కోమాటి రామరావు సమక్షంలో తనను టిడిపి తిరువురు మండల అధ్యక్షుడుగా ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే శ్రీనివాసరావు ప్రకటించారన్నారు. తీరా 5న ఎమ్మెల్యే పార్టీ మండల అధ్యక్షులుగా దుబ్బాకు వెంకటేశ్వరరావు పేరును ప్రకటించడంతో తాను విస్మయానికి గురయ్యానని తెలిపారు.

9న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి



ఇబ్రహీంపట్నంలో బైక్ ర్యాలీ చేస్తున్న సిఐటియు నాయకులు



విజయవాడలో సిఐటియు స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జులై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోరుతూ విజయవాడ మహానాడు రోడ్‌లో భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద సిఐటియు స్టిక్కర్స్ ఆవిష్కరణ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర నాయకులు వి.బి.రాజు, నాయకులు అప్పన్న, జి.రమణమూర్తి, వి.రాజు, జి .సూర్యనారాయణ, ఆర్.గోవిందా, జి.లోకేష్ తదితరులు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. పలు డిమాండ్లపై విజయవాడ రథం సెంటర్ నుంచి లెనిన్ సెంటర్ వరకు ర్యాలీలో పాల్గొని అనంతరం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ దేశవ్యాప్త సమ్మె రైతులు కార్మికులు ఉద్యోగులు వారి డిమాండ్లపై ఒక వేదికపై సమ్మె అందరూ కలిసి విజయవంతం చేయాలని, నిర్మాణ రంగంలో ఉన్న నిర్మాణ కార్మికులంతా పని బంద్ చెయ్యాలని పిలుపు నిచ్చారు.

విస్సన్నపేట : టాటా ఎసి ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అలవాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం మోరంపూడి నాగేశ్వరరావు (ఎంఎన్ఆర్) మార్కెట్ ఆవరణలో జరిగిన సమావేశంలో కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు ప్రతి ఒక్క కార్మికుడు ఈ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టాటా ఏసీ వర్కర్ యూనియన్ నాయకులు వెంకన్న కృష్ణారావు శ్రీనివాసరావు రామకృష్ణ టాటా ఏసీ వర్కర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. **విజయవాడ :** జులై 9 ఉదయం రథం సెంటర్ నుండి జరిగే కార్మిక మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ నగర ప్రధాన కార్యదర్శి ఈ నారాయణ, సిపిఎం ఫ్లోర్ లీడర్ సిఐటియు నగర ఉపాధ్యక్షులు బి.సత్యబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పశ్చిమ కార్యదర్శి వి.సాంబులు. లిఫ్టు వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కె.సూరిబాబు. అల్యూమినియం రేకు మట్న వర్కర్స్ యూనియన్ కోశాధికారి బి రాము. బైండింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి.శ్రీను, పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం కోరుతూ ఆదివారం కొండపల్లి పారిశ్రామిక వాడలో హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ గ్యాస్ ముఠా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు టి.గోపి కృష్ణ, హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు బి.బాబు నాయక్, కె.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మొహరం వేడుకలు

ప్రజాశక్తి వీరులపాడు : మండల పరిధిలోని వీరులపాడు జయంతి ఎల్లంకి కొణతాలపల్లి జమ్మవరం జుజ్జూరు నరసింహారావుపాలెం గ్రామాల్లో ముస్లిం సోదరులు మొహరం వేడుకలు నిర్వహించారు. హుస్సేన్ హాస్యాలను ముస్లిం సోదరులు ఘనంగా వారి త్యాగాలను స్మరించుకుంటూ ఇస్లాం పవిత్ర ఆచారాలతో పది రోజులు పీర్లను అలంకరించి గ్రామపురివేదంలో ఊరేగించారు. నరసింహారావు పాలెం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ చిన్న మీరా హుస్సేన్ షేక్ మౌలాలి, బషీర్ నాగుల్ మేరా అనిఫా మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** మొహరం పండుగ (పీర్ల పండగ) సందర్భంగా 'షహదత్'ను పురస్కరించుకొని ఆదివారం నందిగామ గాంధీ సెంటర్లో ముస్లిం సోదరులు 'ఇమామే హుసేన్' 'ఇమామే హుస్సేన్'లకు జోహార్లు అర్పిస్తూ షర్బత్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అల్లావుద్దీన్, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ భారత్ టాకీస్ రోడ్‌లో గల పీర్ల చావిడిలో పీర్ల పండుగ ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ పీర్ల పండుగ వేడుకకు ప్రజలు కులమతాలకతీతంగా హాజరై పీర్లను తిలకించారు. నందిగామ మున్సిపల్ చైర్మన్ కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన త్యాగానికి గుర్తుగా జరుపుకునే పండుగ మొహర్రం మంచితనానికి, త్యాగానికి మొహర్రం ప్రతీక అన్నారు. ముస్లిం సోదర, సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీర్ల ఉగ్రం వచ్చిన వ్యక్తులు పీర్లను పట్టుకుని అగ్నిగుండంలో ఎగురుతూ పీర్లలో ఉన్న నిప్పను చూపారు. సోమవారం మధ్యాహ్నం పీర్ల చౌడిలో అన్నదాన ం నిర్వహించనున్నారు.

అడవి ఆవుల నియంత్రణలో అలసత్వం

పంటను నాశనం చేస్తున్న వైనం
ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి -నందిగామ : అడవి ఆవులు పొలాల మీద పడి పంటలు నాశనం చేస్తున్నా నియంత్రించడంలో అధికార యంత్రాంగం అలసత్వం వహిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణానది తీర ప్రాంతంలో అడివి ఆవులు పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లా చందర్లపాడు మండలం, పలనాడు జిల్లా అమరావతి, అచ్చంపేట మండలాల్లో లంక భూముల్లో అడవి ఆవులు గుంపులుగా తిష్ట వేశాయి. అక్కడ మేత దొరక్క సమీప గ్రామాల్లో రైతులు సాగు చేసుకుంటున్న పైర్లపై బడి దాడి చేస్తున్నాయి. దీనివల్ల రెండు జిల్లాల పరిధిలో ప్రతి, మిర్చి, మొక్కజొన్న, వరి పైర్లతో పాటు పండ్లతోటలు ఇష్టానుసారం తొక్కి పాడు చేస్తున్నాయి. రెండు జిల్లాల పరిధిలో దాదాపు 1500 నుంచి 2000 వరకు అడివి ఆవులు ఉన్నాయి. దాదాపు దశాబ్ద కాలం నుంచి లంక గ్రామాల్లో రైతులు పెంచుకున్న గోవులు కొన్ని తప్పిపోయాయి. కృష్ణా నదికి ఎగువ నుంచి వచ్చే వరదలకు గోవులు కొట్టుకు వచ్చాయి. ఇవన్నీ లంక భూముల్లో చేరాయి. దశాబ్ద కాలంగా వీటి సంతతి బాగా వృద్ధి చెందడంతో గుంపులుగా మారాయి. వీటిని పట్టుకోవడానికి సైతం వీలు లేని విధంగా చాలా బలంగా ఉంటున్నాయి. ఎవరైనా పట్టుకునేందుకు ప్రయత్నిస్తే వారిపై దాడి చేస్తున్నాయి. దీంతో రైతులు ఆయా గ్రామాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. చేతికి వచ్చిన పంటలను నాశనం చేస్తుండడంతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా పోతుంది. ఈ సమస్యను పరిష్కరించాలని పలు సందర్భాలు మండలంలో పలు గ్రామాల రైతులు ప్రజాప్రతినిధులు, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ప్రత్యేక దృష్టి సారించారు. లంక గ్రామాల్లో అడవి ఆవుల సంచారంపై పోలీసులు సహాయంతో డ్రోన్ విజువల్స్ తీయించారు. అనంతరం కలెక్టర్ వచ్చి స్వయంగా పరిశీలించారు. నందిగామ ఆర్‌డిఒ బాలకృష్ణ ఇచ్చిన నివేదికను పరిశీలించిన కలెక్టర్ ప్రిన్సిపల్ చీఫ్ కార్యాలయానికి పంపించారు. అడివిఆవుల సమస్య పరిష్కారం కోసం రెండు ప్రతిపాదనలు ఉన్నతాధికారులు పరిశీలించినట్లు సమాచారం.



లంక గ్రామాల్లో అడవి ఆవులు పట్టుకొని సమీపంలోని గోశాలకు తరలించడం, లంక గ్రామాల్లోనే పశుగ్రాసం పెంచడం ద్వారా అవి పైర్లుపై పడకుండా నివారించడం అనే ప్రతిపాదన పంపించారు. వీటిపై ఉన్నతాధికారులు ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కృష్ణా నది పరివార ప్రాంతంలో గ్రామాల పరిధిలో వ్యవసాయ పనులు రైతులు ప్రారంభించారు. విత్తనాలు వేసి రైతులు సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అడిఆవులపై ఆందోళన చెందుతున్నారు. పంటలపై పెట్టుబడి పెట్టాక పంటను నాశనం చేస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని అధికారులు చర్యలు తీసుకోవాలని పలు రైతులు కోరుతున్నారు.



ఎల్‌ఒసి అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలం, ముక్త్యాల గ్రామానికి చెందిన చింతకాయల రజిని అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అవసరమై, ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు ద్వారా దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, రజినీకి రూ.80వేలు ఆర్థిక సాయం మంజూరు చేసింది. ఆదివారం ఎల్‌ఒసిని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వారి నివాసంలో ఆమెకు స్వయంగా అందజేశారు.

టిడిపి తొలి అడుగు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో 16వ వార్డు చెరువు బజారులో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందించిన అభివద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్స్ నకరికంటి వెంకట్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలో టిడిపి నాయకులు నాదెండ్ల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు.

పెరిగిన కూరగాయల ధరలు

● సామాన్య ప్రజల ఇబ్బందులు



ప్రజాశక్తి-గన్నవరం : పెరుగుతున్న కూరగాయ ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. దీనికి తోడు నిత్యావసర వస్తువులు ఏది టచ్ చేసినా భగ్గుమంటున్న ధరలతో ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నాయి. గత పది రోజులుగా పెరుగుతున్న ధరలతో మార్కెట్ ధరల బోర్డ్‌లో రేట్లు సాధారణం కంటే రెట్టింపుకు చేరుకున్నాయి. వేసవి దెబ్బతో పాటు దిగుబడి లేక పెరిగిన ధరలతో అటు కొనుగోలుదారులు, ఇటు వ్యాపారస్తులు ఇద్దరు అల్లాడిపోతున్నారు.

భారీగా పెరిగిన కూరగాయల ధరలు

అల్లాడుతున్న సామాన్య ప్రజలు

పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్యులు అల్లాడు తున్నారు. మొన్నటి వరకు కూరగాయల కొనాలంటే వంద పెడితే సంచి నిండేది. కానీ ఇప్పుడు రూ.200 పెట్టినా సంచిలోకి రావడం లేదని మహిళలకు చెబుతున్నారు. ఇంకా చెప్పాలంటే కూరగాయలు, ఇద్దరు మనుషులకు సరిపోయేవి రావడం లేదు. ఈ ధరలు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పచ్చడి అన్నం తప్పేలా లేదంటున్నారు మధ్యతరగతి ప్రజలు.

ఇక అన్ని వంటకాల్లో తప్పనిసరిగా ఉపయోగించే టమాటా ధర ఇప్పటికే హాఫ్ సెంచరీకి చేరింది. రేపో మాపో సెంచరీకి చేరువగా దూసుకుపోతోంది. టమాటా ధరలను చూస్తే వంట గదిలో స్టవ్ వెలిగించకుండానే మంటలు వస్తున్నాయి. రైతు మార్కెట్లో కేజీ రూ.40 గా విక్రయించబడుతున్న టమాటా ధర రిటైల్ మార్కెట్లో రూ.50 నుంచి రూ. 60 పలుకుతోంది. రాబోయే రోజుల్లో దీని ధరలు ఎంత పెరుగుతాయో అన్న ప్రశ్న ప్రతిఒక్కరిలో రేకెత్తుతోంది. ఇక మిగతా కూరగాయలు పరిస్థితి కూడా ఇలానే ఉన్నాయి. పచ్చిమిర్చి కేజీ రూ.50 ఉంటే, కాకరకాయ రూ.50, బెండ రూ.40, వంకాయ రూ. 35, బీరకాయ రూ.60, క్యారెట్ రూ.60 బంగాళదుంపలు రూ.40, ఉల్లిపాయలు రూ.35 ఉంది. ఇవన్నీ హోల్ సేల్ షాపుల్లో ధరలు అయితే, రిటైల్ మార్కెట్‌లో ఇంతకు మించి ఉన్నాయి. ఎండ దెబ్బ.. సకాలంలో వర్షం లేకపోవడం.. దిగుబడి లేకపోవడం ఇలా అనేక కారణాలతో కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. నెలాఖరు వరకు ఈ పరిస్థితి ఇలాగే ఉంటుందని.. రాబోయే రోజుల్లో టమాటా, పచ్చిమిర్చి, ఉల్లిపాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు మార్కెట్ వర్గాలు.

గన్నవరం మార్కెట్లో 40 వరకు కూరగాయ దుకాణాలు ఉన్నాయి. రైతు బజార్లో 30 ఉండగా, బయట పది ఉన్నాయి. వీరంతా విజయవాడ కంకిపాడు హనుమాన్ జంక్షన్ నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుంటారు. అక్కడ మార్కెట్ లోని రేట్లు పెరగడం వల్ల ఇక్కడ పెంచాల్సి వస్తుందని వ్యాపారులు చెప్తున్నారు. పెరిగిన ధరలతో వ్యాపారం తగ్గిపోయిందని అంటున్నారు. గన్నవరం ప్రాంతంలో టమాటా, బీరకాయ, వంకాయ, దొండకాయ పంట అందుబాటులోకి వస్తే రేటు తగ్గుతుందని చెప్తున్నారు. ఏదేమైనా ఇప్పుడున్న రేట్లు సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వం రైతు బజార్లో ప్రాణ్యమైన కూరగాయలు పెట్టి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.



మందులు అందిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కంకిపాడు : పోరంకిలోని పెనమలూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో అనుమోలు ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కొన్ని సంవత్సరాలుగా నెలలో ప్రతి మొదటి ఆదివారం అనుమోలు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్, తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర రావు మరియు నాయకులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉంగుటూరు : సిఐటియు ఉంగుటూరు మండల నూతన కమిటీ కన్వీనర్‌గా కే రామరాజు, కో కన్వీనర్ కోటేశ్వరమ్మ, కమిటీ సభ్యులుగా పుణ్యవతి, కోటేశ్వరి, నాగలక్ష్మి, రమణ, సీతారామరాజు, బంగారు రాజు, సాంబ, వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



పాలకాయతిప్ప బీచ్‌లో యాత్రికుల సందడి

ప్రజాశక్తి-కోడూరు : పాలకాయతిప్ప సముద్ర తీరం వెంబడి పర్యాటకులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని మెరైన్ ఎస్ఐ పూర్ణ మాధురి తెలిపారు. ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి పాలకాయ తిప్ప బీచ్ వద్దకు పర్యాటకులు అధిక సంఖ్యలో విచ్చేశారు. పర్యాటకులకు స్నానాలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎస్సై పలు సూచనలు చేశారు. తీరం వెంబడి మెరైన్ సిబ్బంది గస్తీ నిర్వహించారు.

వంతెన వింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభం



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పెనమకూరు గ్రామంలోని ఏనుగులకోడు వంతెనకు వింగ్ వాల్ నిర్మాణ పనులు ఆదివారం మొదలయ్యాయి. రూ. 75లక్షలతో వంతెనకు ఇరువైపులా నాలుగు వింగ్ వాల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. 15మీటర్ల పొడవున రోడ్ నిర్మించి స్లాబ్ వేస్తామని తెలిపారు.ఎంతోకాలంగా ఈ వంతెన సైడ్ అప్రోచ్ ప్రమాద కరంగా వుంది.కొన్ని ప్రమాదాలు కూడా జరిగాయి. ఉయ్యూరు -ఐలూరు ప్రధాన రహదారి కావడంతో నిత్యం ప్రయాణాలు ఈ వంతెన మీదగానే సాగుతాయి. ఈనిర్మాణం వల్ల ఎన్నో యేళ్ళ నుండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య తీరుతుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



నందివాడ మండలంలో టీకాలు వేస్తున్న డాక్టర్లు

కుక్కలకు టీకాలు

ప్రజాశక్తి -నందివాడ : ప్రపంచ జూనోసెస్ డే సందర్భంగా మండలంలోని నందివాడ, రుద్రపాక పలు గ్రామాల్లో పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటి రాబిస్ టీకాలు వేశామని పశు వైద్యులు డాక్టర్ హెచ్. జయంత్, డాక్టర్ రామకష్ణ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, గ్రామ పశుపోషకులు పెంపుడు జంతువుల యజమానులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉంగుటూరు : పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని ఉంగుటూరు పశు వైద్యాధికారిణి డాక్టర్ జి స్వర్ణలత అన్నారు. మండలంలోని ఉంగుటూరు, తేలప్రోలు గ్రామాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ పెంపుడు కుక్కలు, పిల్లలను పెంచేవారు జాగ్రత్తలు పాటించాలని లేనియెడల బెస్టో స్తెరోసిస్, తామర వంటి వ్యాధులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతల మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : పెంపుడు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ సురేష్ అన్నారు. ఆదివారం బుద్దవరం రోడ్లోని వెటర్నరీ ఆసుపత్రిలో కుక్కలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, సుధారాణి పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు, మండల పరిధి గ్రామాల్లో ఆదివారం 130 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు.ఉయ్యూరు అసిస్టెంట్ డైరెక్టర్ మేడ రాజశేఖర్, మండల పశువైద్య అధికారి డాక్టర్ ధనేకుల వీణ, ఉయ్యూరు చైర్మన్ వల్లభనేని సత్య నారాయణ పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : యాంటీ ర్యాబిస్ టీకాలను స్థానిక పశు వైద్యశాల నందు ఆదివారం పంపిణీ చేశారు. స్థానిక లయన్స్ క్లబ్, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో మండలంలోని 134 కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలను ఉచితంగా అందజేశారు. గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్, ఉపసంచాలకులు డాక్టర్ సి. శ్రీనివాస్, ఇన్చార్జి ఏడి డాక్టర్ వి హనుమంతరావు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత హోమియోపతి వైద్య శిబిరంలో డాక్టర్ మణికంఠ 53 మందిని పరీక్షించి ఉచితముగా మందులు అందజేశారు. ఉచిత హోమియోపతి మందులకు వాస్వియన్ బూరెలు పిచ్చి కష్ణ దంపతులు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ ద్రోణ పూర్ణచంద్రరావు, అన్నం సత్యవాణి, ఉరిమి సువర్చల, గుండు గణపతి, రోగులకు సేవలు చేశారు

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కలక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం సోమవారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడాఈ కార్యక్రమం జరుగుతుందని, ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి



పామర్రులో నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

ప్రజాశక్తి - పామర్రు : స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త రాజకీయవేత్త బాబూ జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ 39వ వర్ధంతి సందర్భంగా స్థానిక చాట్లవానిపురంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు వల్లూరు పల్లి గణేష్, పంచాయతీ సభ్యుడు మంతెన రామాంజనేయులు, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు.

అలాగే స్థానిక శివరాం థియేటర్ కాంప్లెక్స్ కార్యాలయంలో పలు సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సిద్దెల జయరాజు,దళిత గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాయవరపు వెంకటేశ్వరరావు(ఆర్.వి) మండల క్రైస్తవ సంఘం అధ్యక్షుడు కొల్లబత్తుల సాల్మన్ రాజు, మొవ్వ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మునిపల్లి శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించారు. ప్రజాశక్తి-గన్నవరం : భారతదేశానికి బాబూ జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని ఎం.ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవరపల్లి విక్టర్ బాబు అభివర్ణించారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం గన్నవరంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాదిగ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గన్నవరం మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏసుబాబు, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు బాలస్వామి, ఏపీఎస్ ఆర్టీసీ జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉడుముల దుర్గారావు పాల్గొన్నారు.

అలాగే గన్నవరం దళితవాడలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావాటి మురళి ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్ నడిపించారు. దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని టిడిపి నియోజకవర్గ కార్యాలయం వద్ద జగజీవన్ రామ్ చిత్రపటానికి ఏఎంసీ చైర్మన్ కొల్లూ రి వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు కర్ర సుధాకర్ బం డే రాఘవ, పర్చూ రీ దుర్గాప్రసాద్, మాచవరపు ఆదినారాయణ, ఫంటసాల రాజామోహన్రావు, మండలి రామ్మోహన్రావు, షేక్ బాబావాలి పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అధ్యక్షులు నరహరిశెట్టి శ్రీమన్నారాయణ, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి మహమ్మద్ గౌస్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక గుడ్‌మెన్‌పేటలోని జగ్జీవనరావ్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల సుధాకర్, కొదమల గంగాధర్, గంధం సైమన్‌బాబు, ఏలీషా, మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబూ జగన్‌జీవనరావ్ చిత్రపటానికి ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకష్ణ(నాని), కంచర్ల సుధాకర్, పంద్రాజు సాంబశివరావు, వేశపోగు ఇమ్మానుయేలు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక రాజేంద్రనగర్‌లోని వైసిపి కార్యాలయంలో బాబూ జగన్‌జీవనరావ్ చిత్రపటానికి వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, గుడివాడ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎంపీపీ పెయ్యల ఆదాం, పార్టీ నాయకులు పాలేటి చంటి తదితరులు నివాళులర్పించారు.

ఉయ్యాల బహూకరణ



ప్రజాశక్తి - పామర్రు : పామర్రుకు చెందిన ముప్పిరి శెట్టి ఉమా మహేశ్వ రరావు, రాజ్యలక్ష్మి దంపతులు పామర్రులోని గంగానమ్మ తల్లి దేవస్థానంకు 18 వేల విలువైన ఉయ్యాలను, నూతన వస్త్రాలను బహూకరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాతల తండ్రి ముప్పిరి శెట్టి వెంకటేశ్వరరావు, పీఎంఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యానికేతన్‌లో చదరంగం పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ నగరంలోని నలంద విద్యానికేతన్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ చదరంగం పోటీలకు 26 జిల్లాల నుంచి 450 విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సెంట్రల్



డివిజన్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.దామోదర్ పాల్గొని ముందుగా నలంద స్కూల్ యాజమాన్యానికి బెస్ట్ విషెస్ తెలిపారు. చదరంగం ప్రతిరోజు ఆడటం వల్ల చిన్నారులు భవిష్యత్తు ప్రణాళికలు భవిష్యత్తులో జరిగే పరిణామాలు ముందుచూపుతో కలిగి ఉంటారని అన్నారు. చదరంగం అపారమైన జ్ఞాన సంపద తెలివితేటలు క్రమశిక్షణను నేర్పిస్తుందని అన్నారు. క్రీడాకారులను తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ పోటీల్లో ఆరు సంవత్సరాల నుంచి 16 సంవత్సరాల వరకు వివిధ ఏజ్ క్యాటగిరిలో జరిగిన ఈ పోటీలలో మొదటి అయి స్థానంలో నిలిచినటువంటి క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలోస్కూల్ యాజమాన్యం, నగరంలోని గ్లోబల్ చెస్ అకాడమీ డైరెక్టర్ ఎస్కే కాసిం , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ పాషా మందులు రాజీవ్ పాల్గొన్నారు

మహీంద్రా డెలివరీలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహీంద్రా ఎలక్ట్రిక్ ఎస్‌యువిలు ఇప్పుడు ఈవీ మార్కెట్ లీడర్‌లుగా మారాయి అని సంస్థ ఇన్చార్జి యు.రాజ శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కస్టమర్ల అపూర్వ విశ్వాసం, ఆసక్తి కారణంగా, దేశవ్యాప్తంగా ప్రతి 10 నిమిషాలకు ఒక మహీంద్రా ఎలక్ట్రిక్ ఎస్‌యువి అమ్ముడవుతోందన్నారు. ఈ అద్భుతమైన విజయ పరంపరను కొనసాగిస్తూ, మహీంద్రా ఈ నెల చివరి నుండి రూ.21.90 లక్షల ఆకర్షణీయమైన ధరకు దాని అత్యంత విజయవంతమైన బిఇ 6, ఎక్స్‌ఇవి 9ఇ ఈ ఎస్‌యువిల కోసం ప్యాక్ టూ డెలివరీలను ప్రారంభిస్తోందని తెలిపారు. ప్యాక్ టూ ఇప్పటికే ఉన్న 59 కిలోవాట్ వేరియంట్‌తో పాటు 79 కిలోవాట్ బ్యాటరీ అవకాశాన్ని కలిగి ఉంటుందన్నారు. ఇది వరుసగా 500 కిమీ, 400 కిమీ వాస్తవ రేంజ్‌ను అందిస్తోందని తెలిపారు.

కొండపల్లి మున్సిపల్ చైర్మన్‌కు సత్కారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మునిసిపాలిటీ ప్రప్రథమ చైర్మన్‌గా ఎన్నికైన చెన్నుబోయిన చిట్టిబాబును జెడ్పీహెచ్ హైస్కూల్ లో 1984-85 వ సంవత్సరం పదో తరగతి చదివిన స్నేహితులు ఆదివారం కొండపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపల్లి మునిసిపాలిటీ ప్రప్రథమ చైర్మన్‌గా తమ స్నేహితుడు చిట్టిబాబు ఎన్నిక కావడం తమ అదృష్టమని అన్నారు. అప్పటికీ ఇప్పటికీ పరిస్థితులు మారాయి. కొండపల్లి ఇబ్రహీంపట్నం కలిసి మునిసిపాలిటీ ఏర్పడటంతో ఈ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. చిట్టిబాబు మాట్లాడుతూ నా చిన్ననాటి స్నేహితులు నాకు సన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కొండపల్లి మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



చిట్టిబాబు దంపతులను సన్మానిస్తున్న స్నేహితులు

ఈ నెలలో కొత్త రేషన్ కార్డులు విడుదల

జిల్లాకు 43 వేల కొత్త కార్డులు మంజూరు
ప్రజాశక్తితో డిఎస్‌ఒ ఎ.పాపారావు

ప్రజాశక్తి - విజయవాడ : ఈ నెలలో కొత్తరేషన్ కార్డులు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా సివిల్‌సప్లై అధికారి (డిఎస్‌ఒ) ఎ.పాపారావు పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎన్‌టిఆర్ జిల్లాలో సుమారు 43 వేల వరకు మంజూరు కావచ్చని, అర్హులయ్యి, దరఖాస్తు చేసుకున్న వారికి పంపిణీ చేయడం జరుగుతుందని డిఎస్‌ఒ తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవకతవకలు జరగకుండా బియ్యం పంపిణీ జరగేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. డీలర్ల వ్యవస్థ ద్వారా ప్రతి లబ్దిదారుడికి రేషన్ కార్డు ద్వారా ప్రతి నెలా క్రమం తప్పకుండా బియ్యం అందేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో సివిల్‌సప్లై వ్యవస్థ, దాని నిర్వహణ, ఏర్పాట్లపై ప్రజాశక్తికి డిఎస్‌ఒ ప్రత్యేక ఇంటర్వ్యూ నిచ్చారు.

ప్రశ్న: కొత్త రేషన్ కార్డుల మంజూరెప్పుడు ?

జవాబు: వీలయినంత వరకు ఈ నెలలోనే కొత్త రేషన్‌కార్డులను ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఎన్‌టిఆర్ జిల్లాలో కూడా కొత్త రేషన్ కార్డులకు అనేక మంది అప్లై చేసుకున్నారు. అయితే తమ వద్ద ఉన్న సమాచారం ఆధారంగా 43 వేల వరకు కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యే అవకాశం ఉంది. ఈ కార్డులు మంజూరయిన వెంటనే సదరు అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుంది.

ప్రశ్న: జిల్లాలో మొత్తం రేషన్‌కార్డులెన్ని, ఎన్ని టన్నుల బియ్యం ప్రతి నెలా పంపిణీ ఉంటుంది.?

జవాబు : జిల్లాలో తెల్లరేషన్ కార్డులు ఐదు లక్షల 95 వేల వరకు ఉన్నాయి. తొమ్మిది వేల టన్నుల బియ్యం ప్రతి నెల పంపిణీ ఉంటుంది. అరకేజి చొప్పున పంచదార 280 టన్నుల పంపిణీ చేస్తారు. పంచదార ప్రభుత్వం నిర్ణయించిన ధరకనుగుణంగా విక్రయిస్తున్నారు. కార్డుదారులు బియ్యానికి బదులు రాగులు, జొన్నలు ఏవైనా తీసుకోవచ్చు. ప్రతి కార్డుకు మూడు కిలోల చొప్పున రాగులు, జొన్నలు ఏవి కావాలంటే అవి పంపిణీ చేస్తారు.

ప్రశ్న: ఎన్‌టిఆర్ జిల్లాలో ఎంత మంది డీలర్ల ద్వారా బియ్యం పంపిణీ జరుగుతుంది?



జవాబు : విజయవాడ సిటీతో పాటు జిల్లా వ్యాప్తంగా 957 మంది డీలర్లు వారి వారి షాపుల పరిధిలో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15 తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బియ్యం పంపిణీ చేస్తారు.

ప్రశ్న: బియ్యం అక్రమంగా తరలిపోకుండా తీసుకుంటున్న చర్యలు?

జవాబు : రైస్, ఇతర సరుకులు అక్రమంగా తరలిపోకుండా సివిల్‌సప్లై యాక్ట్ ప్రకారం కట్టుదిట్టమైన చర్యలు



తీసుకుంటున్నాం. అక్రమాలకు పాల్పడిన డీలర్లు, ఎవరిపైనైనా 6ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా 63 పెండింగ్ కేసులున్నాయి. విజయవాడలో 18 మందిపై కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇటీవల అక్రమ తరలింపుదారులపై కేసు నమోదైంది.

ప్రశ్న: లోడు ఎక్కువుగా ఉన్న సమయాల్లో సర్వర్ పని చేయక, బియ్యం పంపిణీ ప్రక్రియ ఆగిపోతోంది, దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: ఇటువంటి సమస్య సహజంగానే ఎదురవుతూ ఉంటుంది. ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ముందుకుపోవాలి. సమస్య ఎదురయిన షాపుల్లో ఈపోస్ మిషన్ రీ-ప్లేస్ చేస్తాము. 957 షాపుల్లో ఈ పాస్ మిషన్లు పని చేస్తూనే ఉన్నాయి. ఎక్కడయినా ఎటువంటి టెక్నికల్ సమస్య ఎదురైనా, ఈ పోస్ మిషన్ పని చేయటం లేదంటే రీప్లేస్ చేయడం, టెక్నికల్ సమస్యను పరిష్కరిస్తాం. ప్రత్యేకించి టెక్నికల్ టీమ్ ఈ సమస్యపై దృష్టి సారిస్తుంది.

నవజాత శిశువులు, చిన్నపిల్లలకు
రెయిన్‌బోలో అంతర్జాతీయ స్థాయి చికిత్సలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : నూతన ఆవిష్కరణల ద్వారా మెరుగైన చికిత్సలందించే అవకాశం లభిస్తుందని, ఆధునిక ఆవిష్కరణలను అందిపుచ్చుకుని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలని క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రసాద్ శిష్టా తెలిపారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, నేషనల్ నియోనెటాలజీ ఫోరం సహకారంతో రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేప్-2025 పేరుతో నియోనేటల్ అండ్ పీడియాట్రిక్ ఎమర్జెన్సీస్ సదస్సు నిర్వహించారు. నగరంలోని నోవోటెల్ హోటల్లో ఆదివారం నిర్వహించిన ఈ సదస్సులో డాక్టర్ రామ్ ప్రసాద్ తదితర నిపుణులు ప్రసంగించారు. నవజాత శిశువులు, చిన్నపిల్లలకు సంబంధించిన అనేక నూతన చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయని రామ్ ప్రసాద్ అన్నారు. ఆ క్రమంలోనే, గత పదేళ్లుగా 'నేప్' సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. రెయిన్బో విజయవాడ ఫెసిలిటీ డైరెక్టర్, నేప్-2025 నిర్వాహకులు డాక్టర్ వి.ప్రసాద్ మాట్లాడుతూ వివిధ విభాగాల వైద్య నిపుణులు, సాంకేతిక సంపత్తి అందుబాటులో ఉంటే అత్యవసర పరిస్థితులను సక్రమంగా నిర్వహించవచ్చని అన్నారు. దాదాపు 400 మంది నియోనెటాలజిస్టులు, పీడియాట్రీషియన్లు హాజరైన ఈ నేప్-2025 కార్యక్రమంలో రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు చెందిన



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, యాజమాన్యం

వివిధ విభాగాల నిపుణులు సంబంధిత అంశాలపై ప్రసంగించారు. సంబంధిత అంశాలపై సభ్యుల సందేశాలను వారు నివృత్తి చేశారు. రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ కంచర్ల, ఇంటెన్సివ్ కేర్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల మార్గదర్శనంలో ఈ సిఎంఇ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు బిఎస్‌సిపి రాజు, శ్రీధర్, వంశీ శివరామరాజు, వీణ, శ్రీకాంత్, శివ సత్య ప్రసూన్, టి.రమేష్ కుమార్, హేమకుమార్, బ్రజేష్నా, జి.పూజ, పవన్ కుమార్, వైభవ్ వెంకటేష్ పాల్గొన్నారు.

గీతిక ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : సామాన్యులకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో గీతికా ఉమెన్స్ ఆసుపత్రిని ప్రారంభించామని ఎండీ డాక్టర్ గుమ్మడి స్వప్న చెప్పారు. నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏలూరు రోడ్డులోని కోకా చలపతిరావు వీధి లో నూతనంగా ఏర్పాటు చేసిన గీతికా ఉమెన్స్ హాస్పిటల్‌ను ఎండి డాక్టర్ గుమ్మడి స్వప్న లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మెటర్నరి, గైనకాలజీ, ల్యాప్రోస్కోపీ విభాగాలను ప్రారంభిచారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాన్యులకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో 15 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని చెప్పారు. ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలు, అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓపితో పాటు త్వరలో పీడియాట్రిక్



సేవలు కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. క్యాజువలిటీ, ఎమర్జెన్సీ సేవలు కూడా ఉన్నాయని చెప్పారు. విజయవాడ ప్రజలు ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం డాక్టర్ క్రాంతి కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ గుమ్మడి స్వప్నకు వైద్య రంగంలో సుదీర్ఘ అనుభవం ఉందని చెప్పారు. తమ కుటుంబంలో 40 మంది డాక్టర్లున్నారని చెప్పారు. నగర వాసులు ఈ ఆసుపత్రి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి
ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి : లారీ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన వత్సవాయిలో చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు చిల్లకల్లు - వైరా రహదారిపై వత్సవాయి నుంచి లింగాలవైపు ముగ్గురు వ్యక్తులు బైకుపై వెళ్తుండగా చిల్లకల్లు వైపు నుంచి వస్తున్న లారీ శీను హోటల్ ఎదురుగా వారి బైక్‌ను ఢీకొట్టింది. వత్సవాయి గ్రామానికి చెందిన పెనుగొండ బాలు(40), రాయల రాంబాబు(40)కు తీవ్ర గాయాలు అవ్వగా, చల్లా వేణు (21) అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య నాలుగు నెలల కుమారు డున్నారు. వత్సవాయి ఎస్‌ఐ పి.ఉమా మహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకు రాగా, విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు హాస్పిట ల్‌లో మార్చురీలో ఉన్న వారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.